## సైదాబాద్ కాలనీ నూతన కార్యవర్గం

సైదాబాద్,జూన్ 21: సైదాబాద్ హౌసింగ్ బోర్డ్ కాలనీ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు అధ్యక్షులు కే. రాజిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా శ్యామ్‌సుందర్‌రావు, ఉపాధ్యక్షులుగా సుబ్బలక్ష్మి, సలహాదారుడిగా డాక్టర్ శేషిరెడ్డితోపాటు సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్య

సైదాబాద్, జూన్ 21: రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి బిల్డింగ్‌పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం సాయంత్రం సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సైదాబాద్ లోకాయుక్త కాలనీలో నివసించే వి.వేణుగోపాల్‌రెడ్డి(48) జువైనల్ డిపార్ట్‌మెంట్‌లో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసే వలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నారు. శనివారం సాయంత్రం బిల్డింగ్‌పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియ రాలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దావఖానకు తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## డెకొరేషన్ గోదాములో అగ్నిప్రమాదం

పహాడిషరీఫ్, జూన్ 21: పహాడిషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వాది ఏ ముస్తఫాలో శనివారం షార్ట్ సర్క్యూట్‌తో ఫంక్షన్ హాల్ డెకొరేషన్ గోదాములో అగ్నిప్రమాదం జగిరింది, స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు.. నహది హోటల్ నుంచి వాది ఏ ముస్తఫా మార్గంలో జనవాసాల మధ్య ఓ ఫంక్షన్ హాల్‌కు సంబంధించి డెకొరేషన్ గోదాము ఉన్నది. శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో గోదాములో ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. పొగ కమ్ముకోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పహాడిషరీఫ్ పోలీసులు, అగ్నిమాపకశాఖ సిబ్బంది ఫైరింజన్లతో చేరుకుని మంటలను అర్పివేశారు.ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. ఫిర్యాదు అందలేదన్నారు.

# జయశంకర్ సార్ ఆశయాలను సాధిద్దాం..

- ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి

ఆర్కేపురం, జూన్ 21: తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్‌ఎస్ మహేశ్వరం నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్ అన్నారు. శనివారం జయశంకర్ సార్ వర్ధంతిని ఆర్కే పురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలో నగేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. తన జీవితం మొత్తం తెలంగాణకే అంకితం చేశాడని కొనియాడారు. పుట్టుక నాది బతుకంతా తెలంగాణది అని చాటిన మహనీయుడని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పదేండ్ల పాలన జయశంకర్ ఆశయాలకనుగుణంగా కొనసాగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, పటేల్ సునీతరెడ్డి, కొండ్ర శ్రీనివాస్, సాజిద్, వెంకటేశ్‌గౌడ్, ఎం. జగన్, మురళీధర్ రెడ్డి, వీరస్వామి, యాదమ్మ పాల్గొన్నారు.

### జయశంకర్ సార్‌కు ఘన నివాళి

మన్సూరాబాద్ : దివంగత ఆచార్య జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని శనివారం పూలే ఉత్సవాల కమిటీ కన్వీనర్ మేడిగ శ్రీధర్ ఆధ్వర్యంలో సహారా స్టేట్స్ కాలనీ రెండో గేటు వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొ. జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్‌రెడ్డి, జగదీశ్ యాదవ్, నాయకులు నాగరాజు, రుద్ర యాదగిరి, రాజు, చంద్రమోహన్, నరసింహ గౌడ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### ఎల్బీనగర్‌లో...

ఎల్బీనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎం. లక్ష్మీప్రసన్న హాజరై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జీవితాన్ని తెలంగాణ కోసం అర్పించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో సల్వాచారి, పీ. శ్రీనివాస్, ఏ. శ్రీనివాస్, జగన్నాథం, కృష్ణమాచారి, ప్రవీణ్‌రాజ్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

### నందిరుసులో..

బడంగ్‌పేట్ : ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్‌ఎస్ మహిళా విభాగం మీర్‌పేట్ అధ్యక్షురాలు సునీతాబాలరాజు అన్నారు. శనివారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నంది హిల్స్‌లో ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాధనలో జయశంకర్ సార్ పాత్ర మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు రజాక్, జగల్‌రెడ్డి, హాముసాయక్, రాజు, రమేశ్, చెన్నారెడ్డి, పద్మ, మణెమ్మ పాల్గొన్నారు.



ఆర్కేపురం : ప్రొ. జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు పెండ్యాల నగేశ్, అరవింద్ శర్మ తదితరులు

### ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయం

చంపాపేట : ప్రత్యేక తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయమని బీఆర్‌ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్ రెడ్డి అన్నారు. శనివారం జయశంకర్ సార్ వర్ధంతిని చంపాపేట చౌరస్తా సమీపంలోని ప్రైమరీ స్కూల్ కాంపౌండ్ హాల్ ఆవరణలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాజ్‌కుమార్‌రెడ్డి హాజరై పార్టీ శ్రేణులతో కలిసి జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికి దిశా నిర్దేశం చేశారన్నారు. ఆయన సేవలను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు రవి ముదిరాజ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రోజారెడ్డి, శ్రీనాథ్, నాయకులు ప్రభాకర్, మల్లేశ్‌గౌడ్, సదానందరెడ్డి, జంగయ్య, శేఖర్ రెడ్డి, సురేందర్‌రెడ్డి, జగదీశ్‌గౌడ్, శివగౌడ్, చందుయాదవ్, మహేశ్, విద్యాసాగర్, రమాదేవి, వసంత, ఉష పాల్గొన్నారు.



మన్సూరాబాద్ : సహారా రెండో గేటు వద్ద ప్రొ. జయశంకర్ సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తదితరులు



మన్సూరాబాద్ : ప్రొ. జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు రఘువీర్‌రెడ్డి, జగదీశ్‌యాదవ్



ఎల్బీనగర్‌లో ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ ఎం. లక్ష్మీప్రసన్న



బడంగ్‌పేట్ : ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు నివాళులర్పిస్తున్న సునీతాబాలరాజ్ తదితరులు



చంపాపేటలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

## గుడిసె వాసులకు ఇళ్ల పట్టాలివ్వాలి



ధర్నాలో పాల్గొన్న సీపీఐ జాతీయ నాయకులు

సైదాబాద్, జూన్ 21: సింగరేణి కాలనీ గుడిసె వాసులందరికీ నివాస సర్టిఫికెట్లను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం బంజారా సంఘం, తెలంగాణ గిరిజన సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో సైదాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టుకునే ప్రభుత్వ స్థలం ఉన్నందున, ఆ స్థలంలో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులైన పేద కుటుంబాలకు ఇండ్లు ఇవ్వాలని,గుడిసెలు వేసుకొని నివాస ముంటున్న పేదలందరికీ అక్కడే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సైదాబాద్ తహసీల్దార్ జయశ్రీ కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు శంకర్ నాయక్, తెలంగాణ గిరిజన సమాఖ్య అధ్యక్షులు రామ్మూర్తినాయక్, రూప్‌సింగ్ నాయక్, హరి నాయక్, సక్రి బాయి, షేక్ మొహమూద్, అంజయ్య, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి



మలక్‌పేట, జూన్ 21: శాంతి భద్రతల పరిరక్షణలో పీస్ కమిటీ సభ్యులు పోలీసులకు అన్ని విధాల సహకరించాలని సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ ఎస్. చైతన్యకుమార్ అన్నారు. బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన డీసీపీని పాత మలక్ పేట డివిజన్‌కు చెందిన పీస్ కమిటీ సభ్యులు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, జాఫర్ ఇక్బాల్, చౌకి రవికుమార్ పటేల్ తదితరులు మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ చైతన్యకుమార్ మాట్లాడుతూ.. ప్రజలు పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజిద్ అలీ, చౌకీ రాజేశ్, మహమ్మద్ సలీం, మహమ్మద్ ఖుర్షిద్, జానుద్దీన్ ఖురేషి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి



స్కూల్ బస్ డ్రైవర్‌కు డ్రంకన్ డ్రైవ్ టెస్టులు చేస్తున్న సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు

సైదాబాద్, జూన్ 21: నగర పోలీస్ కమిషనర్, ట్రాఫిక్ జాయింట్ సీపీ అదేశాల మేరకు శనివారం సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మహమూద్ ఆసిఫ్ ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాలలకు విద్యార్థులను తీసుకెళ్లే బస్సులు, ఆటోలను ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు చేశారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని, ట్రాఫిక్ రూల్స్ పాటించని డ్రైవర్లు, వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో సంతోష్‌నగర్ ఎస్‌ఐ వెంకటప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

### ఆటోల్లో ఆరుగురికి మించి ఎక్కించుకుంటే కేసు

మలక్‌పేట: ఆటోల్లో సామర్థ్యానికి మించి(ఆరుగురి కంటే ఎక్కువ) ఎక్కించుకుంటే ఆటో డ్రైవర్లపై కేసులు నమోదు చేస్తామని మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శనివారం మూసారాంబాగ్ మెట్రోస్టేషన్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. కార్ల అద్దాలకు అంటించిన బ్లాక్, బ్లూ ఫిల్మ్‌లను తొలగించి వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. మైనర్ డ్రైవింగ్ లపై కఠినంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. తనిఖీల్లో ట్రాఫిక్ ఎస్‌ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



మూసారాంబాగ్ మెట్రో స్టేషన్ వద్ద కారు అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ లను తొలగిస్తున్న మలక్‌పేట ట్రాఫిక్ పోలీసులు

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

కందుకూరు, జూన్ 21 : సీఎం సహాయ నిధిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంతాప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పుష్పదర్శన్ తెలిపారు.మండలంలోని నేదునూరు గ్రామానికి చెందిన యాదమ్మకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి రూ. 60 వేలు మంజూరు కావడంతో శనివారం ఆ చెక్కును లబ్ధిదారురాలికి అందజేశారు. మండల కోఆర్డినేటర్ అఫ్జల్ బేగ్. మాజీ ఎంపీటీసీ వెంకటయ్య పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
- ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

వనస్థలిపురం, జూన్ 21 : యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రైతుబజార్ పార్కులో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. నిత్యం యోగా చేయడం ద్వారా అనేక దీర్ఘ కాలిక వ్యాధులను నయం చేయసుకోవచ్చన్నారు. మానసికంగా, శారీరకంగా ధృఢంగా మారుతామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, మిట్ట రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేటర్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో..

బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. వందలాదిగా సాధకులు హాజరై ఆసనాలు వేశారు. కార్యక్రమంలో యోగా గురువు వెంకట్‌రెడ్డి, వీ. శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, దామోదర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

### మన్సూరాబాద్ డివిజన్‌లో..

మన్సూరాబాద్ : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మన్సూరాబాద్ పెద్దచెరువు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. యోగా గురువు భరత్ భూషణ్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేయించి వాటి ప్రాముఖ్యత, ఆరోగ్య ఫలితాలను ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు మహేశ్, జలంధర్ రెడ్డి, వక్త మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బండ్లగూడ జీఎస్‌ఐలో..

బండ్లగూడ జీఎస్‌ఐలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవా ఘనంగా నిర్వహించారు. జీఎస్‌ఐ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, విభాగ అధిపతి డాక్టర్ ఎల్‌పీ సింగ్, డీడీజీ, డైరెక్టర్ ఎస్‌ఎన్ మహాపాత్ర ముఖ్య అతిథులుగా హాజరై యోగాసనాలు వేశారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ఉద్యోగులు ప్రతిరోజూ గంట పాటు యోగా చేయాలన్నారు. డీడీజీ అజయ్ నిర్వాన్. కార్యాలయ అధిపతి హెచ్‌ఎం మిశ్రా, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

### కందుకూరు మండలంలో..

కందుకూరు : మండలంలో అంతర్జాతీయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కొత్తూరు గ్రామపంచాయతీలోని అమృత్‌సర్ ఓవర్ ట్యాంకు(పెద్ద చెరువు) వద్ద డీఆర్‌డీఓ శ్రీలత ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలతో యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ సుభాషిని, ఎంపీడీవో సరిత ,పంచాయతీ కార్యదర్శి ఈశ్వరి, ఏపీఓ రవీందర్ రెడ్డి,ఏపీఎం కవిత, ఈసీ సుగుణ, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని టంకరి రాంరెడ్డి ఫంక్షన్ హాల్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి, ఆధ్వర్యంలో యోగా నిర్వహించారు. అనంతరం గురువులను సన్మానించారు. కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జైత్వారం ప్రభుత్వ పాఠశాలలో మాజీ సర్పంచ్ పసుపుల పర్వతాలు యాదవ్, సమక్షంలో విద్యార్థులు, గ్రామస్తులతో యోగా నిర్వహించారు. నేదునూరు ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శ్రీనివాస్ శర్మ, బషీర్ ఆధ్వర్యంలో యోగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



కందుకూరు : జైత్వారం పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



వనస్థలిపురం రైతుబజార్ పార్కులో యోగాలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

### డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో

సైదాబాద్ : హైదరాబాద్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పారా వలంటీర్ పి. సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో శనివారం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సరస్వతీనగర్ కాలనీ పార్కులో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

### యోగా దిన చర్య కావాలి

సైదాబాద్ : ప్రపంచ యోగా దినోత్సవాన్ని శనివారం చంపాపేట శ్రీత్రివేణి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. స్కూల్స్ డైరెక్టర్,కరస్పాండెంట్ కర్ర గోవర్ధన్‌రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదే విధంగా సైదాబాద్‌లోని జువైనల్ అబ్జర్వేషన్‌లో జరిగిన యోగా వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ ఆథారిటీ జడ్జి పంచాక్షరి చిన్నారులతో కలిసి యోగా చేశారు. కార్యక్రమంలో అబ్జర్వేషన్ హోం పర్యవేక్షణాధికారి అఫ్జల్, సిబ్బంది పాల్గొన్నారు. సైదాబాద్ జువైనల్ హోం బాలుర వసతి గృహంలో యోగా వేడుకలను నిర్వహించారు. అదేవిధంగా జాతీయ భారతీయ వైద్య పరంపర సంస్థ(ఆయూష్)లో జరిగిన యోగా వేడుకల్లో సంస్థ ఇన్‌చార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జీపీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సైదాబాద్, ఐఎస్ సదన్ డివిజన్ల కార్పొరేటర్లు కొత్తకాపు అరుణ, జంగం శ్వేత పాల్గొని యోగా విశిష్టతను వివరించారు.

### యోగాతో మానసిక ప్రశాంతత

ఆర్కే పురం : మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలగాలంటే యోగా చేయాలని భాష్యం పాఠశాల సీఈఓ చైతన్య అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఆర్కే పురం డివిజన్ భాష్యం పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో జేడీఓ అంకమ్మరావు, ప్రిన్సిపాల్ అప్పారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కర్మన్‌ఘాట్‌లో..

సిటీబ్యూరో : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కర్మన్‌ఘాట్‌లోని మాధవరం సెరినిటీ గేటెడ్ కమ్యూనిటీలో ఘనంగా నిర్వహించారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులకు దైనందిక జీవనంలో యోగా వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అనంతరం సూర్య నమస్కారాలు, పలు రుగ్మతలను నియంత్రించగలిగే ఆసనాలను శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో సెరినిటీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



మన్సూరాబాద్ : బండ్లగూడ జీఎస్‌ఐలో యోగా చేస్తున్న సాధకులు



మన్సూరాబాద్ : రాక్‌టౌన్ కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ..



సైదాబాద్‌లోని జువైనల్ అబ్జర్వేషన్ హోమ్ చిన్నారులతో కలిసి యోగా చేస్తున్న రాష్ట్ర లీగల్ సర్వీసెస్ ఆథారిటీ జడ్జి పంచాక్షరి



ఆర్కేపురం : యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



కందుకూరు : కొత్తూరులో యోగా చేస్తున్న డీఆర్‌డీఓ శ్రీలత



కర్మన్‌ఘాట్‌లోని మాధవరం సెరినిటీ గేటెడ్ కమ్యూనిటీలో..



వనస్థలిపురం : ఆటోనగర్ డీర్ పార్కులో..



సైదాబాద్ : యోగా చేస్తున్న సరస్వతి నగర్ కాలనీవాసులు



వనస్థలిపురం : బీఎన్‌రెడ్డినగర్‌లో యోగాసనాలు వేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు



సైదాబాద్ : ఆయుష్‌లో యోగా వేడుకల్లో పాల్గొన్న అసిస్టెంట్ డైరెక్టర్ జీపీ ప్రసాద్ తదితరులు

IN THE COURT OF THE HON'BLE III ADDL SENIOR CIVIL JUDGE, R. R.DIST, AT L.B.NAGAR
I.A.No. 73 of 2023
IN
O.S.No. 163 of 2000

Between:
B.R.Susheela & Another ... Petitioners/Plaintiffs
AND
A.Prakash Rao & Others ... Respondents/Defendants

To,
B Bal Raju S/o.Late A.Prakash Rao, Aged about 55 years, R/o. Plot No.104,Abhyudaya Nagar, Vanasthalipuram, Hyderabad.

NOTICE

Whereas, the above named plaintiffs has instituted above said suit for Partition and Separate possession against the Defendants. You are here by summoned to appear the Hon'ble III Addl.Senior Civil Judge, Rangareddy District, At: L.B.Nagar in Person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the suit on the 07-07-2025. at 10-30 A.M. failing which the case will be heard and determined in your absence as per law.

//BY THE ORDER OF THE COURT//
Sd/- **P.KOTIREDDY,** Advocate
Address: Plot No.130, Road No.9, Mansoorabad, Hyd-068. Cell: 9989275373